E-KABURU E-PAPER

# ఈ-కబురు

@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

(తేదీ) 06-09-2025 (వారం) శనివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com

## ఇజ్రాయెల్ భీకర దాడి



తరువాయి 2లో

» గాజాలో 12 అంతస్తుల భవనంపై బాంబులు

ఈకబురు గాజా సిటీ: గాజా నగరంలోని బహుళ అంతస్తుల భవనాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు తెరతీసింది. హమాస్‌కు పట్టున్న ఈ నగరాన్ని స్వాధీనం చేసుకునే లక్ష్యంతో ఇప్పటికే వేలాదిగా ఆర్మీని రంగంలోకి దించడం తెల్సిందే. శుక్రవారం రిమాల్ ప్రాంతంలోని 12 అంతస్తుల ముస్తాహా టవర్‌పై ఫైటర్ జెట్లు రెండు సార్లు దాడి చేశాయి. దీంతో, పెను విస్ఫోటనంతో భవనం నేలమట్టమైంది. చుట్టూ శిథిలాలు, దుమ్మూధూళితో నిండిపోయింది.

## విద్యా రంగాన్ని సంస్కరిద్దాం



» ప్రైవేటుకు మించి ప్రభుత్వ స్కూళ్లు రాణించాలి
» ప్రక్షాళన కోసమే విద్యాశాఖను నేను తీసుకున్నా
» తెలంగాణకు ప్రత్యేక విద్యా విధానం కోసం కమిటీ వేశాం
» టీచర్లు బాగా పనిచేస్తే నేను మళ్లీ సీఎం అవుతా
» విద్యార్థులు డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు
» గురుపూజోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

ఈకబురు ,హైదరాబాద్: విద్యారంగాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని, దీని కోసం ప్రతి ఒక్కరూ కలిసి నడవాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి సరికొత్త విద్యావిధానం రూపొందించేందుకే ప్రత్యేక అధ్యయన కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైవేటు, కార్పొరేట్ రంగానికి మించిన నాణ్యతతో ప్రభుత్వ పాఠశాలలు విద్యను అందించాలని కోరారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో శుక్రవారం గురుపూజోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి కీలకోపన్యాసం చేశారు.గత పదేళ్లలో విద్యాశాఖ నిర్వీర్యమైందని, చారిత్రక ప్రాధాన్యత గల ఉస్మానియా యూనివర్సిటీ మూతపడే దశకు చేరి ందన్నారు. విద్యా శాఖను సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యా విధానంలో సంస్కరణలు తెచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. విద్యా శాఖను స్వయంగా పర్యవేక్షించాలన్న ఉద్దేశంతోనే దానిని తన వద్ద ఉంచుకున్నానని సీఎం తెలిపారు. దీనిపై కొంతమంది చేస్తున్న విమర్శలు అర్థం లేనివని కొట్టిపారేశారు. పదేళ్లుగా ఈ శాఖ అస్తవ్యస్తమైందని విమర్శించారు. ప్రొఫెసర్లను నియమించకుండా యూనివర్సిటీలను నీరుగార్చారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే టీచర్ల బదిలీలు, 55 రోజుల్లోనే 11 వేల మంది టీచర్ల నియామకాలు చేపట్టామని చెప్పారు.

తరువాయి 2లో

## స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే మరోసారి సుప్రీంకోర్టుకెళ్తాం



» 2లో

## ఎలాంటి పరిస్థితుల్లోనూ మేం కలిసే ఉంటాం



» చైనా, ఉ.కొరియా ఉద్ఘాటన

ఈకబురు,బీజింగ్: తమ రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని చైనా, ఉత్తర కొరియా ఉద్ఘాటించాయి. ప్రపంచ పరిస్థితులు ఎలా మారినా ఇరు దేశాల నడుమ సంప్రదాయంగా వస్తున్న మిత్రత్వం మరింత బలపడుతుందని పేర్కొన్నాయి. ఇటీవల బీజింగ్‌లో సమావేశమైన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఉ.కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పరస్పర మద్దతు కోసం ప్రతినబూనారని వారి మధ్య సంభాషణను ఉటంకిస్తూ చైనా ప్రభుత్వ టెలివిజన్ ఛానల్ గురువారం తెలిపింది. ప్రపంచ పోకడతో సంబంధం లేకుండా తమ బంధం ఉంటుందని కిమ్‌కు జిన్‌పింగ్ చెప్పారు. ఉన్నతస్థాయి నేతల పరస్పర పర్యటనలు, తరచూ సంప్రదించుకోవడం, వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేసుకుని ఉమ్మడి ప్రయోజనాలను కాపాడుకోవడంపై ఇద్దరూ చర్చించుకున్నారని ఉత్తర కొరియా అధికార వార్తాసంస్థ తెలిపింది.

తరువాయి 2లో

## భారత్, రష్యాలకు దూరమయ్యాం

అవి చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయి
ట్రూత్ సోషల్‌లో ట్రంప్ తాజా వ్యాఖ్యలు

» 3లో



## న్యాయవాది కీర్తి సురేశ్

» 5లో



## ఆకాశమెత్తు విజయాలకు మార్గం విద్య

» 3లో



## విద్య.. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
ఐఎస్‌బీలో మోతీలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్ ప్రారంభం

తరువాయి 3లో

## జీఎస్టీ 2.0తో ప్రభుత్వానికి కనీస నష్టం రూ.3,700

» 4లో



## ఇప్పుడే ప్రారంభించాను!

» 5లో



## ఏపీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం



» లోకేశ్‌కు ప్రధాని హామీ
» రాష్ట్రంలో పెట్టుబడులకు సహకరించండి
» ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు మద్దతివ్వండి
» ఉన్నత విద్యలో మెరుగైన ఫలితాలకు మార్గనిర్దేశం చేయండి.. మోదీకి వినతి
» 'యోగాంధ్ర' కాఫీ టేబుల్ బుక్‌ను మోదీకి అందించిన మంత్రి

ఈకబురు,న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ శుక్రవారం ఢిల్లీలో ప్రధానితో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. యోగా దినోత్సవం సందర్భంగా జూన్‌లో రాష్ట్రంలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఆయనకు అందజేశారు. సుమారు 45 నిమిషాలు సమావేశం జరిగింది. రాష్ట్రానికి చెందిన కొన్ని ముఖ్య విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో ఇటీవలి పరిణామాలను లోకేశ్ ప్రధానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 15 నెలల్లో కేంద్రం మద్దతు, సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు.

తరువాయి 2లో

## రేవంత్ నాయకత్వంలోనే 2028ఎన్నికలకు..



» 3లో

## కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు పోయాయని దుష్ప్రచారం చేస్తున్నారు



» 2లో

## పన్ను తగ్గింపు ఫలాలు ప్రజలకు అందుతాయి



ఈ నెల 22 తర్వాత మాకు చాలా పనుంది
పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగుతుంది
ప్రయోజనాలను ప్రజలకు చేరుస్తామని కంపెనీలు ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి
అలా చేయని వాటితో మాట్లాడి తేలుస్తాం

జీఎస్టీ సంస్కరణలు, పన్ను రేట్ల తగ్గింపు ప్రయోజనాలు సాధారణ ప్రజలకు పూర్తిస్థాయిలో కచ్చితంగా అందుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇందుకోసం తగిన చర్యలు చేపడతామని చెప్పారు

తరువాయి 2లో

## ఆసియా పండుగకు సిద్ధమా!

» 6లో



మొదటి పేజీ తరువాయి

# ఇజ్రాయెల్ భీకర దాడి



ఈకబురు గాజా సిటీ: గాజా నగరంలోని బహుళ అంతస్తుల భవనాలే లక్ష్యంగా ఇజ్రాయెల్ వైమానిక దాడులకు తెరతీసింది. హమాస్‌కు పట్టున్న ఈ నగరాన్ని స్వాధీనం చేసుకునే లక్ష్యంతో ఇప్పటికే వేలాదిగా ఆర్మీని రంగంలోకి దించడం తెల్సిందే. శుక్రవారం రిమాల్ ప్రాంతంలోని 12 అంతస్తుల ముస్తాహా టవర్‌పై ఫైటర్ జెట్లు రెండు సార్లు దాడి చేశాయి. దీంతో, పెను విస్ఫోటనంతో భవనం నేలమట్టమైంది. చుట్టూ శిథిలాలు, దుమ్మూధూళితో నిండిపోయింది.
భవనం చుట్టుపక్కల టెంట్లలో ఉన్న వారంతా ఉన్న ఒక్క నీడా కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయాల పాలయ్యారు. హమాస్‌తో జరుగుతున్న పోరులో ఇప్పటికే పలుమార్లు బాంబులు పడటంతో టవర్ పైభాగం దెబ్బతింది. నేరుగా దాడికి దిగడం ఇదే మొదటిసారి. ముందస్తు హెచ్చరికలతో బయటకు పరుగులు తీస్తూ వస్తున్న జనాన్ని ఇజ్రాయెల్ ఆర్మీ అడ్డుకుందని ప్రత్యక్ష సాక్ష్యులు పేర్కొన్నారు.
దాడితో భవనంలోని వారెందరు ప్రాణాలు కోల్పోయిందీ తెలియరాలేదు. అంతకుముందు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్.. 'గాజాలో నరకానికి తలుపులు తెరుచుకున్నాయి. ఇక ఇవి తెరిచే ఉంటాయి. ఇది ఆరంభం మాత్రమే'అని వ్యాఖ్యానించడం గమనార్హం. ఆ తర్వాత కొద్దిసేపటికే టవర్‌పై దాడి చోటుచేసుకుంది. ఈ టవర్‌ను హమాస్ నిఘాకు వాడుకుంటోదని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది.
గాజాపై పూర్తి నియంత్రణకు ముందుకు కదులుతున్న ఇజ్రాయెల్ ఆర్మీ చుట్టుపక్కలున్న ఇలాంటి బహుళ అంతస్తుల భవనాలను లక్ష్యంగా చేసుకోవడం పాలస్తీనియన్లను మరింత భయభ్రాంతులకు గురి చేయడమేనని అంటున్నారు.
గాజా నగరాన్ని యుద్ధ జోన్‌గా ప్రకటించిన ఇజ్రాయెల్ ఆర్మీ..ఇందులోని కొన్ని ప్రాంతాలను రెడ్ జోన్లుగా పరిగణిస్తోంది. హమాస్‌కు ప్రాబల్యముండే ఈ ప్రాంతాలను వెంటనే ఖాళీ చేసి వెళ్లిపోవాలని స్థానికులకు హెచ్చరికలు జారీ చేసింది. ఇలా ఉండగా, శుక్రవారం గాజా వ్యాప్తంగా ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఏడుగురు చిన్నారులు సహా 44 మంది చనిపోయినట్లు అల్ జజీరా పేర్కొంది.

మొదటి పేజీ తరువాయి

# పన్ను తగ్గింపు ఫలాలు ప్రజలకు అందుతాయి



న్యూఢిల్లీ, ఈకబురు : జీఎస్టీ సంస్కరణలు, పన్ను రేట్ల తగ్గింపు ప్రయోజనాలు సాధారణ ప్రజలకు పూర్తిస్థాయిలో కచ్చితంగా అందుతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఇందుకోసం తగిన చర్యలు చేపడతామని చెప్పారు. సంస్కరణలు అమల్లోకి వచ్చే ఈ నెల 22వ తేదీ తర్వాత ప్రభుత్వానికి చాలా పని ఉందని, అదో పకడ్బందీ నిఘా కార్యక్రమమని తెలిపారు. జీఎస్టీ సంస్కరణల అమల్లో సహకరిస్తామని, ప్రయోజనాలను ప్రజలకు అందిస్తామని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలన్నీ హామీ ఇచ్చాయని.. ఒకవేళ ఏదైనా కంపెనీ భిన్నంగా వ్యవహరిస్తే వారితో మాట్లాడి తేలుస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో ఇండియా టుడే టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో నిర్మలా సీతారామన్ మాట్లాడారు. "దేశంలో సాధారణ, మధ్య తరగతి వారి కనీస అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకునే జీఎస్టీ సంస్కరణలు తెచ్చాం. ప్రస్తుతం 90 శాతానికిపైగా వస్తువులు 5శాతం పన్నుపరిధిలోకి వచ్చాయి. ఒకశాతం వస్తుసేవలపై మాత్రమే 40% పన్ను ఉంది" అని చెప్పారు. పన్ను తగ్గింపు ఫలాలు సాధారణ ప్రజలకు కచ్చితంగా చేరుతాయన్న విశ్వాసంతో ఉన్నామని, ఇందుకోసం కొన్ని నెలలు పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ధరల తగ్గింపును క్షేత్రస్థాయిలో ఎంపీలు పర్యవేక్షిస్తారన్నారు. పన్ను తగ్గింపుతో కేంద్ర, రాష్ట్రాలకు ప్రస్తుతం ఆదాయం తగ్గుతుందని.. అయితే వినియోగం పెరగడం వల్ల తిరిగి ఆదాయం పెరుగుతుందని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# ఎలాంటి పరిస్థితుల్లోనూ మేం కలిసే ఉంటాం



ఇటీవల బీజింగ్‌లో సమావేశమైన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఉ.కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ పరస్పర మద్దతు కోసం ప్రతినబూనారని వారి మధ్య సంభాషణను ఉటంకిస్తూ చైనా ప్రభుత్వ టెలివిజన్ ఛానల్ గురువారం తెలిపింది. ప్రపంచ పోకడతో సంబంధం లేకుండా తమ బంధం ఉంటుందని కిమ్‌కు జిన్‌పింగ్ చెప్పారు. ఉన్నతస్థాయి నేతల పరస్పర పర్యటనలు, తరచూ సంప్రదించుకోవడం, వ్యూహాత్మక సహకారాన్ని బలోపేతం చేసుకుని ఉమ్మడి ప్రయోజనాలను కాపాడుకోవడంపై ఇద్దరూ చర్చించుకున్నారని ఉత్తర కొరియా అధికార వార్తాసంస్థ తెలిపింది. కిమ్ ఈసారి బీజింగ్‌లో 26 మంది విదేశీ నేతలతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇంతమందితో ఆయన భేటీ కావడం ఇదే తొలిసారి. అమెరికా ఆంక్షలతో తమపై తీవ్ర ప్రభావం పడినవేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. అగ్రరాజ్య ఒత్తిళ్లను తట్టుకునేందుకు చైనా, రష్యా, ఉ.కొరియా ఉమ్మడిగా ప్రయత్నిస్తున్నాయనే అంచనాలు మొదలయ్యాయి. ఈ మూడు దేశాలకూ అమెరికాతో ఘర్షణలు ఉన్నా ఇంతవరకు ఇవి కూటమిగా ఏర్పడలేదు. గత 14 ఏళ్లలో ఎన్నడూ లేనిరీతిలో ఈసారి ఇతర దేశాలతో దౌత్య సంబంధాలపై కిమ్ దృష్టి సారించారు. తన తీరును పక్కనపెట్టి దౌత్యం నెరపడానికి ప్రయత్నించారు.

మొదటి పేజీ తరువాయి

# విద్యా రంగాన్ని సంస్కరిద్దాం



టీచర్లు బాగా పనిచేస్తే మేము మళ్లీ గెలుస్తాం

తెలంగాణ ఉద్యమాన్ని పల్లెలకు తీసుకెళ్లిన ఘనత టీచర్లదేనని సీఎం అన్నారు. 'ఢిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి ముఖ్యమంత్రి కావడానికి విద్యాభివృద్ధే కారణం. నాలోనూ ఆ స్వార్థం ఉంది. టీచర్లు బాగా పనిచేస్తేనే నేను రెండోసారి సీఎం అవుతాను. ఉపాధ్యాయ సంఘాలు ఎప్పుడొచ్చినా సమస్యలు విని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నా. ప్రైవేట్ కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎక్కువ విద్యావంతులు, సామాజిక బాధ్యత తెలిసినవారు. టీచర్లకు జీతాలిచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదు. మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల నిర్వహణకు ఏటా రూ.130 కోట్లు మంజూరు చేస్తున్నాం'అని తెలిపారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేయండి

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కొన్నిసార్లు విషపూరితం కావటం దురదృష్టకరమని సీఎం అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలతో కలసి ఉపాధ్యాయులు భోజనం చేయాలని కోరారు. అప్పుడే తప్పులు జరగకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు. అప్పుడప్పుడు తాను కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల చేరికలు పెరిగాయని చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కన్నా మంచి విద్యను అందిస్తామని టీచర్లు ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు.

బలమైన పునాది అవసరం

విద్యకు బలమైన పునాది అవసరమని సీఎం అన్నారు. 'విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవడం కీలకం. దీని దృష్టిలో ఉంచుకునే వరల్డ్ బెస్ట్ మోడల్‌గా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశాం. దేశ ప్రతిష్టను పెంచేలా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం'అని వివరించారు.
డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ తెస్తున్నామని ప్రకటించారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురుపూజోత్సవ విశిష్టతను, గురువులకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ఎమ్మెల్సీలు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య, సాంకేతిక విద్య కార్యదర్శి దేవసేన తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అవార్డులు అందించారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. కలసి ఉపాధ్యాయులు భోజనం చేయాలని కోరారు. అప్పుడే తప్పులు జరగకుండా ఉంటాయని అభిప్రాయపడ్డారు.
అప్పుడప్పుడు తాను కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని తెలిపారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల చేరికలు పెరిగాయని చెప్పారు. ప్రైవేటు, కార్పొరేట్ కన్నా మంచి విద్యను అందిస్తామని టీచర్లు ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు.

బలమైన పునాది అవసరం

విద్యకు బలమైన పునాది అవసరమని సీఎం అన్నారు. 'విద్యార్థులు నైపుణ్యం పెంచుకోవడం కీలకం. దీని దృష్టిలో ఉంచుకునే వరల్డ్ బెస్ట్ మోడల్‌గా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్‌ను నిర్మిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నైపుణ్యాన్ని అందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేశాం. దేశ ప్రతిష్టను పెంచేలా తెలంగాణలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీని ఏర్పాటు చేస్తున్నాం'అని వివరించారు.
డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు ఈగల్ ఫోర్స్ తెస్తున్నామని ప్రకటించారు. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురుపూజోత్సవ విశిష్టతను, గురువులకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, ఎమ్మెల్సీలు పింగిళి శ్రీపాల్‌రెడ్డి, ఏవీఎన్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఇంటర్ బోర్డ్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య, సాంకేతిక విద్య కార్యదర్శి దేవసేన తదితరులు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అవార్డులు అందించారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు.

# స్పీకర్ నిర్ణయం తీసుకోకుంటే

## మరోసారి సుప్రీంకోర్టుకెళ్తాం



ఈకబురు,సిద్దిపేట; ములుగు: ఫిరాయింపులపై స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో జరిగిన పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. మరో ఆరు నెలల్లో ఆ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని, బాన్సువాడలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఓడిపోవడం ఖాయమన్నారు. కేవలం 21 నెలల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుందని చెప్పారు. హామీలు అమలు చేయడంలో, గతంలో ఉన్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడంలో పూర్తిగా విఫలమైన సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

యూరియా సంక్షోభం వెనుక కుట్ర

రాష్ట్రంలో నెలకొన్న యూరియా సంక్షోభం వెనుక కుట్ర ఉందని కేటీఆర్ ఆరోపించారు. పంటల కొనుగోళ్లు, బోనస్‌లు ఎగవేయడానికే ప్రభుత్వం కావాలని యూరియా సరఫరా చేయడం లేదని ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం రూ.2.80 లక్షల కోట్లు మాత్రమే అప్పు చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 21 నెలల్లోనే రూ.2.20 లక్షల కోట్ల కంటే ఎక్కువ అప్పు చేసిందన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు యలమంచిలి శ్రీనివాస్‌రావు, వల్లేపల్లి శ్రీనివాస్, నార్ల రత్నకుమార్ తదితరుల ఆధ్వర్యంలో పెద్దసంఖ్యలో కార్యకర్తలు కేటీఆర్ చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకొన్నారు. పార్టీలో చేరిన నాయకులతో కేటీఆర్. చిత్రంలో భారత రాష్ట్ర సమితి నేతలు సురేశ్‌రెడ్డి, నామా నాగేశ్వరరావు, బాజిరెడ్డి గోవర్ధన్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు

ఎర్రవల్లిలో గణపతి శాంతి హోమం

ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం గణపతి శాంతి హోమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తదితరులతో తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్ చర్చించినట్లు సమాచారం.

# ఏపీ అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం



ఈకబురు,న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ శుక్రవారం ఢిల్లీలో ప్రధానితో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా.. యోగా దినోత్సవం సందర్భంగా జూన్‌లో రాష్ట్రంలో నిర్వహించిన యోగాంధ్ర వేడుకలపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఆయనకు అందజేశారు. సుమారు 45 నిమిషాలు సమావేశం జరిగింది. రాష్ట్రానికి చెందిన కొన్ని ముఖ్య విషయాలపై చర్చించారు. రాష్ట్రంలో ఇటీవలి పరిణామాలను లోకేశ్ ప్రధానికి వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత 15 నెలల్లో కేంద్రం మద్దతు, సహకారంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని తెలిపారు. 'మీ నేతృత్వంలో వికసిత్ భారత్2047లో భాగస్వాములం అవుతాం' అని చెప్పారు. ప్రగతి దిశగా అడుగులు వేస్తున్న ఏపీలో పెట్టుబడుల ఆకర్షణకు, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత తోడ్పాటు అందించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు 'అడ్వాన్స్డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజ్' సెమీకండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.
'కేంద్ర నిర్ణయం రాష్ట్ర పారిశ్రామికవృద్ధికి కీలక మలుపు. అలాగే ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు కేంద్రం నిరంతర సహకారం అందించాలి. తద్వారా రాష్ట్రంలో భారీ స్థాయిలో ఉపాధి లభించి, స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది' అని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. విద్యా మంత్రిగా చేపడుతున్న విద్యా సంస్కరణల గురించి కూడా వివరించారు. విద్యా ప్రమాణాలను పెంచడానికి, అభ్యాసన ఫలితాల నాణ్యతను మెరుగుపరచడానికి రాష్ట్రప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యలో ఆంధ్రప్రదేశ్ మెరుగైన ఫలితాలను సాధించడానికి సాయం చేయడంతో పాటు మద్దతు, మార్గదర్శకత్వం అందించాలని అభ్యర్థించారు. అనంతరం కేంద్రం తాజాగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణలకు మద్దతు ప్రకటించి ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సంస్కరణలతో దేశంలోని కోట్లాది మంది నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కలుగుతుందన్నారు. ఇవి రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు, చిన్న వ్యాపారాల వృద్ధికి మరింత తోడ్పడతాయని.. మధ్యతరగతి ప్రజల్లో మరింత పొదుపును ప్రోత్సహిస్తాయని ప్రధానికి లోకేశ్ తెలిపారు.



# కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు పోయాయని దుష్ప్రచారం చేస్తున్నారు

**యూకేలోని 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు**

ఈకబురు, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్లు పోయాయని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. రూ.మూడు నాలుగు వందల కోట్లలో మేడిగడ్డ మరమ్మతు అయిపోతుందని ఆయన పేర్కొన్నారు. లండన్‌లో శుక్రవారం 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమంలో పాల్గొన్న హరీశ్‌రావు మాట్లాడుతూ..తాను మొదటిసారి 2012లో లండన్ వచ్చినప్పుడు అనిల్ కూర్మాచలం మొదటి ఎన్ఆర్ఐ సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు. టీఆర్ఎస్ ఎన్ఆర్ఐ విభాగం మొదట పుట్టింది లండన్‌లోనేనని, మన సంస్కృతి, సంప్రదాయాలు, బతుకమ్మ వంటి పండుగలను ప్రపంచానికి చాటి చెప్పింది కూడా ఇక్కడినుంచేనని వివరించారు. కాళేశ్వరంలో 141 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టిన..వారి హయాంలోనే కూలిన కడెం, ఎల్లంపల్లి, పెద్దవాగు ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వారు పూర్తి చేయడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని శాఖల్లో అవినీతి పేరుకుపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు పాలేవో నీళ్లేవో తెలిసిందని ఆయన వ్యాఖ్యానించారు

## భారత్, రష్యాలకు దూరమయ్యాం



ఈకబురు, వాషింగ్టన్: భారత్, రష్యాలను అమెరికా కోల్పోయిందని, అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సొంత మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో శుక్రవారం వ్యాఖ్యానించారు. భారత ప్రధాని నరేంద్రమోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇటీవల చైనాలో కలిసినప్పుడు మిత్రుల మాదిరిగా ముచ్చటించుకున్న విషయం తెలిసిందే. అమెరికా తీరును వారు తప్పుబట్టారు. దీనిపై ట్రంప్ చురక వేస్తూ 'చీకటి' చైనాకు భారత్, రష్యా సన్నిహితం అవుతున్నాయంటూ అక్కసు వెళ్లగక్కారు. 'షాంఘై సహకార సంస్థ' సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసి.. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు ఒకింత వ్యంగ్యంగా అన్నారు. బీజింగ్‌లో చైనా ఆయుధ పాటవ ప్రదర్శనను ట్రంప్ ప్రస్తావిస్తూ.. రష్యా, ఉత్తర కొరియాలతో కలిసి చైనా తమపై కుట్రపన్నుతున్నట్లు ఉందని అన్నారు. "చైనా అధ్యక్షుడు షీ, ఆ దేశ ప్రజలు గొప్ప వేడుక చేసుకోవాలి. అమెరికాపై మీరు (జిన్‌పింగ్) కుట్ర పన్నుతున్న సందర్భంగా పుతిన్, కిమ్‌లకు నా హార్దిక శుభాకాంక్షలు తెలపండి" అని ట్రూత్ సోషల్‌లో రాశారు.

## సీబీఐ చేతికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎపిసోడ్‌లో కీలక పరిణామం




**ఈ-కబురు,హైదరాబాద్, : సీబీఐ చేతికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎపిసోడ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని కోఠి సీబీఐ కార్యాలయంలో అధికారులతో భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై విచారణ నేపథ్యంలో సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పర్యటనపై ప్రాధాన్యత నెలకొంది.**

**కాళేశ్వరం ప్రాజెక్టు కేసు ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వెళ్లింది. రాష్ట్రంలో రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసిన ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. కాగా ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రాష్ట్ర హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఈ నెల 1న సీబీఐ డైరెక్టర్‌కు, కేంద్ర హోంశాఖకు పంపారు. ఈ క్రమంలో సీబీఐ డైరెక్టర్ ప్రవీణ్ సూద్ హైదరాబాద్ రావడం చర్చాంశనీయంగా మారింది.**

## విద్య.. యువత నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం



ఈకబురు, రాయదుర్గం,: రాష్ట్ర ప్రభుత్వంతో పరిశ్రమలు, విద్యా సంస్థలు కలిసి పనిచేస్తే అద్భుతాలు సాధించగలమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యాభివృద్ధితోపాటు యువత నైపుణ్యాభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. గచ్చిబౌలి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్(ఐఎస్‌బీ)లో మోతీలాల్ ఓస్వాల్ ఫౌండేషన్ అందించిన రూ.100 కోట్లతో నిర్మించిన మోతీలాల్ ఓస్వాల్ ఎగ్జిక్యూటివ్ సెంటర్(ఎంఓఈసీ)ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. "ముందు చూపుతో కూడిన దాతృత్వం విద్యాభివృద్ధికి మార్గాలు వేస్తుంది. మోతీలాల్ ఓస్వాల్ ఆ మార్గం వేయగా ఐఎస్‌బీ అందిపుచ్చుకుంది. ఎగ్జిక్యూటివ్ విద్య, ఆత్మవిశ్వాసం, విలువలు పెంపొందించి జాతి నిర్మాణానికి సహకరిస్తోంది. రాష్ట్రాన్ని ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందాలనే మా లక్ష్యంతో కలిసి రావాల్సిన అవసరం ఉంది. సుమారు 1.9 లక్షల చదరపు అడుగుల్లో కొలువుదీరిన ఎంఓఈసీ కొత్త శకానికి నాంది పలకనుంది" అని చెప్పారు. శాసనసభ్యుల కోసం ఐఎస్‌బీ ఏడు రోజుల కోర్సును రూపొందించాలన్నారు.

**ఇసుకపై 'అఆ'లు దిద్దాను..**

'ప్రస్తుతం ఆధునిక వసతుల్లో చదువుకునే విద్యార్థులంతా అదృష్టవంతులు.. నేను 5వ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో ఏకోపాధ్యాయ, ఏక గది బడిలో చదివాను.. పలక కూడా లేక ఉపాధ్యాయులు 'అఆ'లు ఇసుకపై దిద్దించేవారు' అని భట్టి గుర్తు చేసుకున్నారు.

**సమాజానికి తిరిగివ్వాలనే..**

మోతీలాల్ ఓస్వాల్ ప్రసంగిస్తూ.. 'పాఠశాల స్థాయిలో చెట్ల కింద నా విద్యాభ్యాసం కొనసాగింది. చదువుతోపాటు పురోగతికి సహకరించిన సమాజానికి తిరిగి ఇవ్వాలనే ఆకాంక్షతోనే ఎంఓఈసీకి ఆర్థిక సాయం చేశాం. లెర్న్(నేర్చుకో), ఎర్న్ (సంపాదించు), రిటర్న్ (తిరిగిఇవ్వు) అనేది మా సిద్ధాంతం' అని వివరించారు. ఐఎస్‌బీ డీన్ మదన్ పిల్లుట్ల మాట్లాడుతూ.. 'రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆధునిక గురుకులాలకు సహకారమందిస్తాం. ఎంఓఈసీలో 700 మందికిపైగా విద్యార్థులకు బోధన, ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్స్‌తోపాటు లీడర్‌షిప్ సమిట్స్, పారిశ్రామిక చర్చలు వంటివి ఉంటాయి' అని తెలిపారు. మోతీలాల్ ఓస్వాల్ ఫౌండేషన్ ట్రస్టీ రామ్‌దేవ్ అగర్వాల్, ఐఏఎస్ అధికారి, ఐఎస్‌బీ పూర్వ విద్యార్థి కృష్ణభాస్కర్, ఐఎస్‌బీ వ్యవస్థాపక డీన్ ప్రమథ్‌రాజ్ సింహా, ఎగ్జిక్యూటివ్ బోర్డుసభ్యుడు నితిన్‌పరాంజ్‌పే పాల్గొన్నారు.

## ఆకాశమెత్తు విజయాలకు మార్గం విద్య



**విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకోవడమే గురువులకు గొప్ప బహుమతి**

**జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము**

**తెలంగాణ నుంచి నలుగురు.. ఏపీ నుంచి ముగ్గురికి పురస్కారాలు**

ఈకబురు,దిల్లీ: మనిషికి కూడు, గూడు, గుడ్డ ఎంత అత్యవసరమో.. వ్యక్తి గౌరవ మర్యాదలకు విద్య కూడా అంతే ముఖ్యమని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులకు అవార్డులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. "విద్య మనిషిని సమర్థుడిని చేస్తుంది. నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా ఆకాశమెత్తు విజయాలను సాధించే మార్గాన్ని చూపుతుంది. ప్రేమ, వాత్సల్యం చూపుతూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు పిల్లల ఆకాంక్షలకు రెక్కలు తొడగడంలో కీలకపాత్ర పోషిస్తారు. విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకోవడమే టీచర్లకు గొప్ప బహుమతి. విద్యార్థుల వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత. అయితే విద్యార్థుల పురోగతికి కావాల్సిన అంశాలను అర్థం చేసుకొని వాటిని సకాలంలో అందించగలిగినవారే స్మార్ట్ టీచర్లవుతారు. ఇలాంటివారు విద్యార్థుల పట్ల ప్రేమ, వాత్సల్యం చూపుతూ చదువును ఆసక్తికరంగా, ప్రభావశీలంగా మారుస్తారు. సమాజం, దేశ అవసరాలను తీర్చగలిగేలా పిల్లలను తీర్చిదిద్దగలుగుతారు. ఆడపిల్లల విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. వారి చదువుకోసం పెట్టే పెట్టుబడి మన కుటుంబం, సమాజం, జాతి నిర్మాణానికి పెట్టే పెట్టుబడి కిందే లెక్క. వెనుకబడిన, అణగారిన వర్గాల నుంచి వచ్చే పిల్లలపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. భారత్‌ను ప్రపంచ విజ్ఞానకేంద్రంగా మార్చడమే జాతీయ విద్యావిధానం లక్ష్యం. దీన్ని సాధించాలంటే టీచర్లు ప్రపంచస్థాయి ఉత్తమ టీచర్లుగా గుర్తింపు పొందాలి. విద్యాసంస్థలు నైపుణ్య విద్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సహాయ మంత్రులు జయంత్ చౌధరి, సుఖాంత మజుందార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి 45 మంది ఉత్తమ ఉపాధ్యాయులు, 21 మంది ఉత్తమ అధ్యాపకులకు పురస్కారాలు ప్రదానం చేసి గౌరవించారు. పురస్కారాలు అందుకున్నవారిలో.. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా భీమిలికి చెందిన పండిత్ నెహ్రూ ఎంపీఎల్ హెచ్ఎస్ 17వ వార్డు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.తిరుమల శ్రీదేవి, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌కు చెందిన ప్రొఫెసర్ అయ్యర్ విజయలక్ష్మి కాశీనాథ్, మైలవరంలోని లక్కిరెడ్డి హనిమిరెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ మెండ దేవానందకుమార్ ఉన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులకు ముందుకు రావాలి



ఈకబురు,హైదరాబాద్, : తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు డెన్మార్క్ ముందుకు రావాలని ఆ దేశ ప్రతినిధులను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. డెన్మార్క్ రాయబారి రాస్మస్ క్రిస్టేన్సన్ శుక్రవారం హైదరాబాద్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య వాణిజ్య, పారిశ్రామిక సంబంధాలపై చర్చించారు. ఈ రంగాల్లో ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి ఆకాంక్షించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు అన్ని రకాలుగా అనుకూల వాతావరణం ఉంటుందని మంత్రి తెలిపారు. తెలంగాణ విశిష్టతను రాస్మస్ క్రిస్టేన్సన్‌కు వివరించారు. ఐటీ రంగంలో దూసుకుపోతున్న హైదరాబాద్ మహానగరంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఆధునిక వసతులు, ఫార్మా రంగంలో పురోగతిని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచం నలుమూలల నుంచి పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని మంత్రి వివరించారు.

## చైనాతో సరిహద్దు వివాదమే అతిపెద్ద సవాల్



**పాకిస్తాన్ తెరచాటు యుద్ధం కూడా సమస్యాత్మకమే**


**పొరుగు దేశాల్లోఅస్థిరత మనకు ఆందోళనకరం**

**సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యలు**

ఈకబురు,న్యూఢిల్లీ: అమెరికా టారిఫ్‌ల తర్వాత చైనాతో భారత్ బంధం క్రమంగా బలపడుతున్న నేపథ్యంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్ చైనాతో సరిహద్దు వివాదమేనని చెప్పారు. ఈ వివాదం కొనసాగుతూనే ఉంటుందని తాను భావిస్తున్నట్లు పేర్కొన్నారు. పాకిస్తాన్ చేసున్న తెరచాటు యుద్ధం కూడా మనకు సమస్యాత్మకంగానే మారిందని తెలిపారు. మన రెండు ప్రత్యర్థి దేశాలు అణ్వాయుధాలు కలిగిన దేశాలేనని గుర్తుచేశారు. ఆయా దేశాలకు వ్యతిరేకంగా ఆపరేషన్లు నిర్వహించే విషయంలో వాటివద్దనున్న అణ్వాస్త్రాలు మనకు ఒక సవాల్‌గానే ఉంటాయని అభిప్రాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో శుక్రవారం ఓ కార్యక్రమంలో అనిల్ చౌహాన్ మాట్లాడారు. పొరుగు దేశాల్లో అస్థిర పరిస్థితులు నెలకొనడం భారత్‌కు ఆందోళనకరమేనని చెప్పారు. అక్కడ సామాజిక, రాజకీయ, ఆర్థికపరమైన అస్థిరత, అశాంతి ఏర్పడిందని పేర్కొన్నారు. భారత్‌ను ఎలాగైనా దెబ్బకొట్టాలన్న లక్ష్యంతో పాకిస్తాన్ వ్యవహరిస్తోందని వెల్లడించారు. వెయ్యి సార్లు యుద్ధం చేసైనా భారత్‌కు గాయపర్చాలన్నది పాకిస్తాన్ విధానమని చెప్పారు. ప్రత్యక్షంగా ఎదుర్కొనే ధైర్యం లేక తెరచాటు యుద్ధం చేస్తోందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌పై మనమే పైచేయి సాధించామన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పకుండా భారత సైనిక దళాల చేతులు కట్టేశారంటూ వస్తున్న ఆరోపణలను అనిల్ చౌహాన్ ఖండించారు. మన సైన్యానికి ప్రభుత్వం అన్ని స్థాయిల్లో పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందని స్పష్టంచేశారు. దాడులకు ప్లానింగ్‌తోపాటు లక్ష్యాలను నిర్దేశించుకోవడాన్ని మన దళాలకే అప్పగించినట్లు పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ లక్ష్యం పాక్‌పై కేవలం ప్రతీకార దాడి కాదని.. మన సహనానికి రెడ్ లైన్ ఏమిటో ప్రత్యర్థికి చూపించడమేనని వ్యాఖ్యానించారు. ఆ రెడ్ లైన్ దాటితే పరిణామాలు ఎలా ఉంటాయో పాకిస్తాన్‌కు తెలిసొచ్చిందని ఉద్ఘాటించారు. భవిష్యత్తులో యుద్ధక్షేత్రాల్లోని పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇప్పటినుంచే సన్నాహాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అనిల్ చౌహాన్ చెప్పారు.

ఆధునిక కాలంలో యుద్ధరీతులు నానాటికీ మారిపోతున్నాయని, హైటెక్నాలజీ రంగ ప్రవేశం చేస్తోందని అన్నారు. సైబర్, అంతరిక్ష యుద్ధాలు కూడా జరుగుతాయన్నారు. సవాళ్లు అనేవి ఈ క్షణానికి సంబంధించినవి కాదని... అవి భిన్న కాలాల్లో భిన్న రూపాల్లో ఉంటాయని వ్యాఖ్యానించారు. ఎలాంటి సవాల్ అయినాసరే ఎదిరించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

## ఉక్రెయిన్‌లో సేనలు మోహరిస్తే ఖబడ్దార్



ఈకబురు,కీవ్: శాంతి ఒప్పందం కుదరకముందు ఉక్రెయిన్‌లో విదేశీ సేనలను మోహరిస్తే, వాటిని తమ దళాలు లక్ష్యంగా చేసుకుంటాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌కు అండగా శాంతి పరిరక్షక దళాలను మోహరిస్తామని 26 దేశాలు గురువారం జరిగిన పారిస్ సమావేశంలో పేర్కొన్న నేపథ్యంలో పుతిన్ ఈ హెచ్చరిక జారీచేశారు. "యుద్ధం సాగుతుండగా విదేశీ దళాలు కనబడితే వాటిపై మేం దాడి చేస్తాం" అని పేర్కొన్నారు. ఒప్పందం కుదిరిన తర్వాత కూడా శాంతి పరిరక్షక దళాలను మోహరింపునకు తాము వ్యతిరేకమని స్పష్టంచేశారు. మూడున్నరేళ్ల యుద్ధాన్ని ఆపేందుకు కుదిరే ఎలాంటి ఒప్పందాన్నైనా తాము గౌరవిస్తామని, ఇందులో ఎవరూ సందేహపడక్కర్లేదని అన్నారు. భద్రతా హామీలు ఉక్రెయిన్‌కే కాదు.. తమకూ కావాలని అన్నారు. మరోవైపు ఉక్రెయిన్, రష్యాలు గురువారం రాత్రి నుంచి పరస్పరం డ్రోన్ దాడులు చేసుకున్నాయి.

## అమెరికాలో జనాభా తగ్గుముఖం

ఈకబురు,అమెరికాకు వలస వచ్చే వారి సంఖ్య తగ్గిపోవడం, జననాల రేటు తక్కువగా ఉండడంతో తొలిసారిగా 2025లో ఆ దేశ జనాభా తగ్గనున్నట్లు అమెరికన్ ఎంటర్‌ప్రైజ్ ఇన్‌స్టిట్యూట్ (ఏఈఐ) అంచనా వేస్తోంది. ఈ సంవత్సరం ఆ దేశానికి వలస వచ్చే వారి సంఖ్య 5,25,000కన్నా తక్కువగా ఉండవచ్చని ఏఈఐ తెలిపింది. దీనికితోడు గత ఏడాది జనాభా లెక్కల ప్రకారం 5,19,000 జననాలు మాత్రమే నమోదయ్యాయి. ఫలితంగా అమెరికా జనాభా సంఖ్యలో 6000 మంది తగ్గిపోతారని అంచనా. 250 ఏళ్ల అమెరికా చరిత్రలో ఇటువంటి పరిస్థితి ఇదే తొలిసారి. అమెరికన్ సివిల్ వార్‌లో 7,00,000 మంది మరణించినప్పుడు గానీ, 'కోవిడ్19 పెండెమిక్' సమయంలో గానీ అమెరికన్ జనాభా తగ్గుముఖం పట్టకుండా ఏటా పెరుగుతూనే వచ్చింది. కాగా, అమెరికాలో రాబోయే 30 ఏళ్ల వరకు జననాల రేటు 1.6గానే ఉంటుందని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఫ్యామిలీ స్టడీస్(ఐఎఫ్ఎస్) సంస్థ సర్వే తెలియజేస్తోంది. ఇది జనాభాసంఖ్య నిలకడగా కొనసాగడానికి ప్రతి మహిళకు ఉండాల్సిన పిల్లల సంఖ్య 2.1కన్నా తక్కువ. ట్రంప్ రెండోసారి పాలనా పగ్గాలు చేపట్టిన తర్వాత దాదాపు 20 లక్షల మంది వలసదారులు అమెరికాను వీడి వెళ్లిపోయారు.



## రేవంత్ నాయకత్వంలోనే 2028ఎన్నికలకు..

**కాళేశ్వరం అవినీతిపై సీబీఐ కంటే మరో మార్గం లేదు**

**మీడియాతో మహేశ్‌కుమార్‌గౌడ్**

**పీసీసీ అధ్యక్షుడిగా ఏడాది పూర్తి**

ఈకబురు, హైదరాబాద్: 'వచ్చే 2028 అసెంబ్లీ ఎన్నికల్లోనూ రేవంత్‌రెడ్డి నాయకత్వంలోనే పోటీ చేస్తాం. ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేలంతా కలిసి కొత్త సీఎంను ఎన్నుకోవడం కాంగ్రెస్ విధానం' అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ చెప్పారు. రేవంత్‌కు తనకు మధ్య మంచి అవగాహన(కెమిస్ట్రీ) ఉందని.. సీఎం, మంత్రులు తనకు బాగా సహకరిస్తున్నారని ఆయన వివరించారు. పీసీసీ అధ్యక్షుడిగా ఏడాది పదవీకాలం పూర్తిచేసుకున్న సందర్భంగా ఆయన శుక్రవారం ఇక్కడ అసెంబ్లీలోని సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఐదేళ్లూ కొనసాగుతారు. భవిష్యత్‌లో వెనుకబడిన వర్గాల(బీసీ) నేతను తెలంగాణకు సీఎం చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని అనుకుంటున్నాం.బీసీలకు రిజ్వేషన్లు అందకుండా చేసింది కిషన్‌రెడ్డి, సంజయ్‌లే... బీసీ బిడ్డలకు నోటిదాకా వచ్చిన రిజర్వేషన్ల ముద్దను తినకుండా చేసింది భాజపాకు చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లే. పది రోజుల్లో పార్టీ కమిటీల నియామకాలను పూర్తిచేస్తాం. వచ్చే నెలలో నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తాం. డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం కాంగ్రెస్ జాతీయ నాయకత్వం ఒక విధానాన్ని అనుసరిస్తున్నందున కొంత సమయం పడుతుంది. అక్టోబర్లో పార్టీ సభ్యత్వ నమోదు, కార్యకర్తలకు జీవితబీమా కార్యక్రమాలను మొదలుపెడతాం. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల ఎంపికలో డీసీసీల పాత్ర పెంచబోతున్నాం. గాంధీభవన్‌లో ప్రజలతో మంత్రుల ముఖాముఖి కార్యక్రమానికి మంచిపేరు వస్తున్నందున కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇతర రాష్ట్రాల్లో మొదలు పెడుతున్నాయి. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే నేతలపై నిక్కచ్చిగా వ్యవహరిస్తాం. కాంగ్రెస్‌లో సడన్ బ్రేకులు కూడా ఉంటాయి. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి విషయంలో కొంత గందరగోళం ఉంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడడం కోమటిరెడ్డి సోదరులకు అలవాటు. బీసీలు కులాన్ని పక్కన పెట్టి కాంగ్రెస్ కోసం పనిచేయాలి" అని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు.రాష్ట్ర సంస్థలతో విచారణ చేయిస్తే బద్నాం చేసేవారుసీబీఐలో అనేక లొసుగులు ఉన్నా కాళేశ్వరం అవినీతిపై విచారణకు దానికంటే మరో మార్గం లేదు. రాష్ట్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయిస్తే భారత రాష్ట్ర సమితి నేతలు కాంగ్రెస్‌ను బద్నాం చేసేవారు. కవిత మాటలు చూస్తుంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు కావాలనే డ్రామా చేస్తున్నారనిపిస్తోంది. కాళేశ్వరంపై సీబీఐ విచారణను పక్కదారి పట్టించేందుకు ఇదంతా చేస్తున్నట్లు అనుమానంగా ఉంది. కాళేశ్వరంలో హరీశ్‌రావు, సంతోష్‌రావు ఎలా దోచుకున్నారో చెప్పి కవిత మంచిపని చేశారు. అవినీతి జరిగిందని కాంగ్రెస్ చెప్పేదంతా నిజమేనని భారత రాష్ట్ర సమితిలో పనిచేసిన కవిత ప్రజలకు వివరించినట్లయింది. అయినా అవినీతి మరకలు ఉన్న ఆమెను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోం. పీసీసీ అధ్యక్షుడిగా నేను చెప్పేది ఏఐసీసీ నిర్ణయం ప్రకారమే ఉంటుంది. ధనం, అధికారం కోసమే కవితకేటీఆర్ పంచాయితీ జరుగుతోంది. అవినీతి జరిగిందని ఆమెకు ఎప్పుడో తెలుసు కాబట్టి అప్పుడే మాట్లాడితే ఆమెకు మేం సెల్యూట్ చేసేవాళ్లం.

# జీఎస్‌టీ 2.0తో ప్రభుత్వానికి కనీస నష్టం రూ.3,700 కోట్లు




వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) సంస్కరణల నేపథ్యంలో ప్రభుత్వం కనిష్ఠంగా రూ.3,700 కోట్ల మేరకు ఆదాయాన్ని కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రీసెర్చ్ నివేదిక వెల్లడించింది. ప్రభుత్వ అంచనాల ప్రకారం జీఎస్‌టీ 2.0తో నికర ఆర్థిక ప్రభావం వార్షికంగా రూ.48,000 కోట్లుగా ఉంటుంది. కానీ, ఎస్‌బీఐ నివేదిక దీన్ని మరో విధంగా విశ్లేషించింది. వినియోగం పెరుగుదల, వృద్ధిని దృష్టిలో పెట్టుకుంటే, ఈ నష్టం రూ.3,700 కోట్లుగా ఉంటుందని విశ్లేషించింది. అందువల్ల ఆర్థిక లోటుపై ఎలాంటి ప్రతికూల ప్రభావాన్ని చూపించదని తెలిపింది.

సగటు పన్ను రేటు 14.4% నుంచి 9.5 శాతానికి: జీఎస్‌టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల బ్యాంకింగ్ రంగంపై సానుకూల ప్రభావం ఉంటుందని నివేదిక పేర్కొంది. జీఎస్‌టీ ప్రారంభంలో సగటు పన్ను రేటు 14.4% కాగా, ఇది ఇప్పుడు 9.5 శాతానికి తగ్గుతుందని నివేదిక అంచనా వేసింది. సుమారు 295 వస్తువులపై జీఎస్‌టీ రేటు 12 శాతం నుంచి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఈ విభాగంలో వినియోగ ద్రవ్యోల్బణం 25 నుంచి 30 బేసిస్ పాయింట్ల వరకూ తగ్గొచ్చని నివేదిక వెల్లడించింది. మొత్తంగా 2026-27 కాలంలో ద్రవ్యోల్బణం 65 నుంచి 75 బేసిస్ పాయింట్ల వరకూ తగ్గొచ్చని అంచనా వేసింది.

# టీవీఎస్ ఎన్‌టార్క్ 150 లాంచ్: ధర ఎంతంటే?

టీవీఎస్ మోటార్ హైపర్ స్పోర్ట్ స్కూటర్ 'ఎన్‌టార్క్ 150'ను మార్కెట్లో విడుదల చేసింది. స్పోర్టీ, ప్రీమియం లుక్‌తో వస్తున్న ఈ మోడల్ రెండు వేరియంట్లలో లభిస్తుంది. ఎక్స్‌షోరూం వద్ద బేస్ వేరియంట్ ధర రూ.1,19,000, అధునాతన టీఎఫ్‌టీ వేరియంట్ ధర రూ.1,29,000 గా ఉంది.

149.7సీసీ ఇంజిన్.. గరిష్ఠంగా 7,000 ఆర్‌పీఎం వద్ద 13.2 పీఎస్ పవర్, 5,500 ఆర్‌పీఎం వద్ద 14.2 ఎన్‌ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. కేవలం 6.3 సెకన్లలో 0 నుండి 60 కి.మీ వేగాన్ని అందుకోగలదు. గంటకు 104 కి.మీ వేగం ప్రయాణించలదు.

హై–రిజల్యూషన్ టీఎఫ్‌టీ క్లస్టర్‌తో పాటు టీవీఎస్ స్మార్ట్‌ఎక్స్‌కనెక్షన్ టెక్నాలజీ ఉంది. అలెక్సా, స్మార్ట్‌వాచ్ ఇంటిగ్రేషన్, టర్న్–బై–టర్న్ నావిగేషన్, వెహికల్ ట్రాకింగ్, చివరిగా పార్క్ చేసిన స్థానం, కాల్/మెసేజ్ అలర్ట్స్, రైడ్, స్ట్రీట్ మోడ్‌లు, ఓటీఏ అప్‌డేట్స్, కస్టమ్ విడ్జెట్‌లు వంటి మరెన్నో స్మార్ట్ ఫీచర్లు ఇందులో లభిస్తాయి.





# ఆర్‌కామ్ ఖాతా 'మోసపూరితం'



దిల్లీ: రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్) రుణ ఖాతాను ఇప్పటికే ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా(బీఓఐ) మోసపూరితమైనది (ఫ్రాడ్) గా ప్రకటించగా.. తాజాగా బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) సైతం అదే పని చేసింది. ఆర్‌కామ్ మాజీ డైరెక్టర్ అనిల్ అంబానీ ఆ రుణాలను దుర్వినియోగం చేశారనీ ఆరోపించింది. సెప్టెంబరు 2వ తేదీతో ఒక లేఖను బీఓబీ నుంచి ఆర్‌కామ్ అందుకుందని.. అందులో రుణ ఖాతాను, ప్రమోటర్ అనిల్ అంబానీని 'ఫ్రాడ్'గా వర్గీకరించినట్లు సమాచారం ఉందని సంస్థ తెలిపింది. ఆర్‌కామ్‌కు రూ.1600 కోట్లు ఒకసారి, రూ.862.50 కోట్లు మరోసారి రుణంగా మంజూరు చేసింది. ఆగస్టు 28 నాటికి మొత్తం రూ.2,462.50 కోట్ల రుణంలో రూ.1656.07 కోట్లు చెల్లించాల్సి ఉందని ఎక్స్ఛేంజీలకిచ్చిన సమాచారంలో ఆర్‌కామ్ తెలిపింది. ఆర్‌కామ్‌పై బీఓబీ తీసుకున్న చర్యలు తమ కార్యకలాపాలపై, ఆర్థిక పనితీరుపై ఎటువంటి ప్రభావం చూపబోవని రిలయన్స్ పవర్ తెలిపింది.

రిలయన్స్ ఇన్‌ఫ్రాలో డసాల్ట్ వాటా పెంపు: రిలయన్స్ ఇన్‌ఫ్రాతో ఏర్పాటు చేసిన సంయుక్త సంస్థ(జేవీ)లో తన వాటాను 49% నుంచి 51 శాతానికి ఫ్రెంచి ఏరోస్పేస్ కంపెనీ డసాల్ట్ ఏవియేషన్ పెంచుకోనుంది. రిలయన్స్ ఇన్‌ఫ్రాకు చెందిన రిలయన్స్ ఏరోస్ట్రక్చర్ తన 2% వాటాను డసాల్‌ట్‌కు బదిలీ చేయనుంది.

# ట్రంప్ విందులో టెస్లా బాస్ మిస్: స్పందించిన మస్క్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లో టెక్ కంపెనీల అధిపతులకు, సీఈఓల బృందాలకు ఆతిథ్యం ఇచ్చారు. కానీ ఈ విందులో ట్రంప్ సన్నిహితుడు.. ప్రపంచ కుబేరుడు 'ఎలాన్ మస్క్' మిస్ అయ్యారు. ఈ విందుకు ట్రంప్ మస్క్‌ను పిలవడం మరిచారా?, లేక పిలిచినా మస్క్ పట్టించుకోలేదా? అనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ట్రంప్ విందుకు బిల్‌గేట్స్‌ను ఆహ్వానించారు, కానీ ఎలాన్ మస్క్‌ను పిలవలేదంటూ ఓ నెటిజన్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనిపై స్పందించిన మస్క్.. ''నన్ను ట్రంప్ విందుకు ఆహ్వానించారు. దురదృష్టవశాత్తు నేను హాజరు కాలేకపోయారు. నా ప్రతినిధి ఒకరు అక్కడ ఉన్నారు'' అని అన్నారు. కానీ ఈ కార్యక్రమానికి మస్క్.. ప్రతినిధి ఎవరైనా హాజరయ్యారా లేదా అనేది వెల్లడికాలేదు. ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన తరువాత.. కొంత కాలంపాటు డిపార్‌ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్) అధిపతిగా పనిచేశారు. కొన్ని కారణాల వల్ల దానికి రాజీనామా ఇచ్చారు. ఇటీవల ట్రంప్‌తో మస్క్ సంబంధాలను తెంచుకున్నట్లు వార్తలు వచ్చాయి.

ట్రంప్ విందుకు హాజరైన సీఈవోలు

ట్రంప్ విందుకు.. సుందర్ పిచాయ్ (గూగుల్, ఆల్ఫాబెట్ సీఈఓ), సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్ సీఈఓ), సంజయ్ మెహ్రోత్రా (మైక్రాన్ టెక్నాలజీ సీఈఓ), వివేక్ రణదివే (టిబ్కో సాఫ్ట్‌వేర్ ఛైర్మన్), శ్యామ్ శంకర్ (పాలంటీర్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్), బిల్ గేట్స్ (మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు), టిమ్ కుక్ (యాపిల్ సీఈఓ), మార్క్ జుకర్‌బర్గ్ (మెటా సీఈఓ), సెర్గీ బ్రిన్ (గూగుల్ సహ వ్యవస్థాపకుడు), సామ్ ఆల్ట్‌మన్ (ఓపెన్ ఏఐ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు), గ్రెగ్ బ్రోక్ మన్ (ఓపెన్ ఏఐ సహ వ్యవస్థాపకుడు), సఫ్రా కాట్జ్ (ఒరాకిల్ సీఈఓ), డేవిడ్ లింప్ (బ్లూ ఆరిజిన్ సీఈఓ), అలెగ్జాండర్ వాంగ్ (స్కేల్ ఏఐ సీఈఓ), జారెడ్ ఐజాక్ మన్ (షిఫ్ట్ 4 పేమెంట్స్ సీఈఓ) హాజరయ్యారు.

# మనీ మార్కెట్లకు సెలవులో మార్పు: రిజర్వ్ బ్యాంక్

ముంబై: మనీ మార్కెట్లకు ఈ నెల 8న సెలవు వర్తించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ తాజాగా పేర్కొంది. మహారాష్ట్ర ప్రభుత్వం ఇంతక్రితం ప్రకటించిన సెలవు తేదీ 5ను తాజాగా 8కు మార్చడంతో ప్రభుత్వ సెక్యూరిటీ(జీసెక్)లు, విదేశీ మారకం, రుపీ ఇంటరెస్ట్ రేటు డెరివేటివ్స్‌లో లావాదేవీలు, సెటిల్‌మెంట్స్ ఉండబోవని స్పష్టం చేసింది. వెరసి ఈ నెల 5న జీసెక్‌లు, విదేశీ మారకం, మనీ మార్కెట్, రుపీ ఇంటరెస్ట్ రేటు డెరివేటివ్స్ మార్కెట్లు యథావిధిగా పనిచేస్తాయని తెలియజేసింది. ఇంకొంత వివరంగా చెప్పాలంటే ఈ సెలవు మార్పు వెనుక ఉన్న కారణం మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తాత్కాలిక నిర్ణయం. ముంబై నగరంలో సెప్టెంబర్ 6న జరగనున్న అనంత చతుర్దశి సందర్భంగా గణేశ నిమజ్జన కార్యక్రమాలు జరుగుతాయి. అదే సమయంలో ఈద్‌ఎ మిలాద్ కూడా జరగనుండటంతో, రెండు పెద్ద ఉత్సవాలు ఒకే రోజు జరగడం వల్ల లాజిస్టికల్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.ఈ నేపథ్యంలో, మత సామరస్యత, సౌకర్యవంతమైన నిర్వహణ కోసం ఈద్‌ఎమిలాద్ సెలవును సెప్టెంబర్ 8కి మార్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ మార్పు ప్రభావం ముంబై నగరం, పరిసర జిల్లాల ప్రభుత్వ కార్యాలయాలకు మాత్రమే వర్తిస్తుంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో మాత్రం సెప్టెంబర్ 5న సెలవు యథావిధిగా అమలులో ఉంటుంది.



# రాకెట్‌లా దూసుకెళ్తున్న బంగారం ధరలు: మూడు కారణాలు



ఈ రోజుల్లో బంగారం కేవలం అలంకారానికి ఉపయోగించే ఆభరణం కాదు. భవిష్యత్తు కోసం దాచుకునే ఓ పెట్టుబడి. ప్రస్తుతం గోల్డ్ రేట్లు రాకెట్‌లా దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది జనవరిలో రూ. 78వేలు నుంచి రూ. 84వేలు మధ్య ఉన్న 10 గ్రాముల 24 క్యారెట్స్ పసిడి ధర నేడు.. రూ. లక్ష దాటేసింది. ఇంతలా ధరలు పెరగడానికి ద్రవ్యోల్బణం లేదా రిటైల్ డిమాండ్ వంటివి మాత్రమే కాకుండా.. మరో మూడు ప్రధాన కారణాలు కూడా ఉన్నాయి.

పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు.. యూఎస్ డాలర్ మీద తగ్గుతున్న నమ్మకం వంటివి బంగారం ధరలను అమాంతం పెంచేసాయి. అంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు ఎక్కువగా బంగారం కొనుగోలు చేయడంపై సుముఖత చూపుతున్నాయి. 2025 మొదటి త్రైమాసికంలో మాత్రమే, కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు ఐదేళ్ల సగటు కంటే 24 శాతం ఎక్కువగా ఉన్నాయి. చైనా, పోలాండ్ వంటివి ఈ విషయంలో ఇతర దేశాల కంటే ముందు ఉన్నాయి.

బంగారం ధరలు పెరగడానికి.. ఉక్రెయిన్ యుద్ధం కూడా ఒక కారణం. 2022లో 300 బిలియన్లకు పైగా రష్యన్ నిల్వలు స్తంభింపజేసినప్పుడు.. అనేక దేశాలు తమ డాలర్ విలువను పెంచుకోవచ్చని గ్రహించాయి. ఆ సమయంలో బంగారం ఒక భీమా పాలసీగా మారింది. కేంద్ర బ్యాంకు కొనుగోళ్లు ఇప్పుడు 1,000 టన్నులను మించిపోయాయి, ఇది దశాబ్ద సగటు కంటే రెట్టింపు అని తెలుస్తోంది.

భారతదేశంలో గోల్డ్ ఇటీఎఫ్‌లలో పెట్టుబడులు భారీగా పెరిగాయి. పెట్టుబడిదారులు 2025 జూన్‌లో రూ. 2,000 కోట్లు, 2025 జూలైలో మరో రూ. 1,256 కోట్లకు పైగా ఈ నిధులలోకి ఇన్వెస్ట్ చేశారు. భారతీయులలో కూడా చాలామంది బంగారాన్ని కేవలం పండుగలకు మాత్రమే కాకుండా.. పొదుపు చేయడంలో భాగంగా కొనుగోలు చేయడం మొదలుపెట్టారు.

**ఈ రోజు బంగారం ధరలు ఇలా**

సెప్టెంబర్ 09న భారతదేశంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు రూ. 700 పెరిగి రూ. 98,650 వద్దకు చేరింది. అదే సమయంలో 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 760 పెరిగి రూ. 1,07,620 వద్ద నిలిచింది. నిన్న స్వల్పంగా తగ్గిన గోల్డ్ రేటు.. ఈ రోజు మళ్ళీ పెరిగిపోయింది.



# న్యాయవాది కీర్తి సురేశ్

పెళ్లి తర్వాత తన రాబోయే ప్రాజెక్టుల్ని పరుగులు పెట్టిస్తోంది అందాల తార కీర్తి సురేశ్. ఇప్పుడీ తార మరో మహిళా ప్రాధాన్య కథతో ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమైంది. ఆమె ఓ కోర్టు రూమ్ డ్రామాలో ప్రధాన పాత్రలో నటిస్తుంది. దర్శకుడు మిస్కిన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రవీణ్ ఎస్ విజయ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది నిర్మాణ సంస్థ డ్రమ్‌స్టిక్స్ ప్రొడక్షన్స్. 'తీర్పు గురించి చెప్పలేం కానీ మలుపులు మాత్రం కచ్చితంగా ఉంటాయ"నే వ్యాఖ్యను జోడించింది. ఇంకా పేరు ఖరారు కానీ ఈ చిత్రంలో ఒక శక్తిమంతమైన మహిళా న్యాయవాదిగా కనిపించనుంది కీర్తి. సంక్లిష్టమైన కేసులు, ఊహించని మలుపులతో ఆసక్తికరంగా దీన్ని తీర్చిదిద్దుతున్నారని, త్వరలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాల్ని వెల్లడించనున్నారని చిత్ర వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం కీర్తి 'రివాల్వర్ రీటా'తో బిజీగా ఉంది



# వీర చంద్రహాస సిద్ధం



ప్రముఖ నటుడు శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వీర చంద్రహాస'. 'కేజీఎఫ్, సలార్' వంటి చిత్రాల సంగీతదర్శకుడు రవి బస్రూర్ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. శిథిల్ శెట్టి ఓ లీడ్ రోల్‌లో హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఎన్‌ఎస్ రాజ్‌కుమార్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 18న కన్నడలో విడుదలై, హిట్‌గా నిలిచింది.

ఈ సినిమాని ఈ నెల 19న తెలుగులో విడుదల చేస్తున్న ఎమ్‌వీ రాధాకృష్ణ మాట్లాడుతూ– "హోంబలే ఫిల్మ్స్‌పై ఇటీవల విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచిన 'మహావతార్ నరసింహ' చిత్రం తరహాలోనే 'వీర చంద్రహాస' కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం" అని తెలిపారు. రవి బస్రూర్ మాట్లాడుతూ– "వీర చంద్రహాస' అనేది మహాభారతంలోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి గొప్ప కథను చెబుతుంది" అన్నారు.



## ప్రధానికి నాగ్ అశ్విన్ విజ్ఞప్తి

ప్రముఖ నటుడు శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'వీర చంద్రహాస'. 'కేజీఎఫ్, సలార్' వంటి చిత్రాల సంగీతదర్శకుడు రవి బస్రూర్ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. శిథిల్ శెట్టి ఓ లీడ్ రోల్‌లో హోంబలే ఫిల్మ్స్ సమర్పణలో ఎన్‌ఎస్ రాజ్‌కుమార్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 18న కన్నడలో విడుదలై, హిట్‌గా నిలిచింది.

ఈ సినిమాని ఈ నెల 19న తెలుగులో విడుదల చేస్తున్న ఎమ్‌వీ రాధాకృష్ణ మాట్లాడుతూ– "హోంబలే ఫిల్మ్స్‌పై ఇటీవల విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచిన 'మహావతార్ నరసింహ' చిత్రం తరహాలోనే 'వీర చంద్రహాస' కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం" అని తెలిపారు. రవి బస్రూర్ మాట్లాడుతూ– "వీర చంద్రహాస' అనేది మహాభారతంలోని అశ్వమేధిక పర్వంలోని కథ. ఇది ఒక అనాథ కుర్రాడి గొప్ప కథను చెబుతుంది" అన్నారు.

# ఇప్పుడే ప్రారంభించాను!



సిసినీ ఇండస్ట్రీలో నటుడిగా 17 ఏళ్ళు పూర్తి చేసుకున్నారు హీరో నాని. 'అష్టా చమ్మా' (2008 సెప్టెంబరు 5న రిలీజ్) చిత్రం ద్వారా నాని నటుడిగా పరిచయమైన విషయం తెలిసిందే. స్వాతి, అవసరాల శ్రీనివాస్, భార్గవి ముఖ్య తారలుగా మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందింది.

"మీ అందరి ప్రేమతో 17 ఏళ్ళు పూర్తయ్యాయి. నేను ఇప్పుడే ప్రారంభించాను" అని 'ఎక్స్'లో పేర్కొన్నారు నాని. ఇక ప్రస్తుతం 'ది ప్యారడైజ్' సినిమా చేస్తున్నారు నాని. ఈ సినిమా చిత్రీకరణ హైదరాబాద్‌లో వేసిన సెట్‌స్‌లో జరుగుతోంది.

ఈ చిత్రం నుంచి నాని పోస్టర్‌ను రిలీజ్ చేశారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, ఇంగ్లిష్, స్పానిష్ భాషల్లో 2026 మార్చి 26న విడుదల కానుంది.

# శంకరవరప్రసాద్ ఆటాపాటా



కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు అనిల్ రావిపూడి కలయికలో రూపొందుతున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. నయనతార కథానాయిక. వెంకటేశ్ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా శుక్రవారం నుంచి కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించుకున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. సెప్టెంబరు 19వరకు కొనసాగనున్న ఈ షెడ్యూల్‌లో రెండు పాటల్ని చిత్రీకరించనున్నారు. ఇక అక్టోబరు 5నుంచి మొదలు కానున్న మరో షెడ్యూల్‌లో వెంకటేశ్ భాగం కానున్నట్లు నిర్మాత సాహు గారపాటి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. వినోదం, యాక్షన్ అంశాల మేళవింపుతో రూపొందుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తుండగా.. సమీర్ రెడ్డి ఛాయాగ్రాహకుడిగా.

# భారత్.. మ్యాచ్‌లన్నీ గెలవకపోతే ఆశ్చర్యమే



ఆసియా కప్‌లో భారత్ అత్యుత్తమంగా కనిపిస్తోంది. ఒకటి నుంచి 11వ స్థానాల వరకు మ్యాచ్ విన్నర్లే. బ్యాటింగ్ లైనప్‌లో అభిషేక్ శర్మ, గిల్ భారత్‌కు గేమ్ ఛేంజర్లుగా మారొచ్చు. వీరిద్దరు ఎక్కువసేపు క్రీజులో ఉంటే సూర్యకుమార్ యాదవ్, తిలక్‌వర్మ, సంజు శాంసన్ భారత్ స్కోరును మరో స్థాయికి తీసుకెళ్లగలరు. ఆరు లేదా ఏడో స్థానంలో హార్దిక్ పాండ్య ప్రభావం చూపిస్తాడు. బుమ్రా పేస్‌తో.. కుల్‌దీప్ స్పిన్‌తో ఆకట్టుకోవడం ఖాయం. టీ20 జట్టులో 14 మంది ఛాంపియన్ ఆటగాళ్లు ఉండటం భారత్‌కు అతి పెద్ద సానుకూలాంశం. భారత్ అన్ని మ్యాచ్‌లు గెలవకపోతే అభిమానులు ఆశ్చర్యపోతారు.

**అభిషేక్‌కు తోడుగా గిల్**

ఆసియా కప్‌లో అభిషేక్, గిల్ కలిసి భారత ఇన్నింగ్స్‌ను ఆరంభిస్తే బాగుంటుంది. ఏడో నంబరు వరకు బ్యాటింగ్ ఉండాలని భారత్ కోరుకోవచ్చు. ఈ లెక్కన ఏడో స్థానంలో అక్షర్ పటేల్‌ను ఆడించొచ్చు. 8వ స్థానం కుల్దీప్‌ది. 9, 10, 11 పూర్తిగా పేసర్లే. హార్దిక్ పాండ్య ఉంటాడు కాబట్టి భారత్ నలుగురు పేసర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలో దిగుతుంది. ఇదే మంచి కూర్పు. కొన్నిసార్లు ఒక బౌలర్ అనుకున్నట్లు రాణించలేదు. ఆ సమయంలో మరో బౌలర్ పని పూర్తిచేయాలి. కాబట్టి ఆరుగురు బౌలర్లు ఉండటం మంచి ఆలోచన. సూర్యకుమార్ యాదవ్ ఫామ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కెప్టెన్‌గా అతను మంచి ఫలితాలు రాబట్టాడు. ఆసియా కప్‌లో సారథిగా, బ్యాటర్‌గా సత్తాచాటుతాడు.

**ఆ టోర్నీ దిశగా...**

వచ్చే ఏడాది సొంతగడ్డపై జరగనున్న టీ20 ప్రపంచకప్‌నకు భారత్ కసరత్తు ప్రారంభించినట్లే. ఆసియా కప్ జట్టు ఎంపికే అందులో మొదటి అడుగు. ఈ టోర్నీలో భారత్ కొన్ని విభాగాలపై దృష్టిసారించొచ్చు. ఫినిషర్ పాత్రపై స్పష్టత కోసం ప్రయత్నించొచ్చు. ఈ పాత్రకు జట్టులో చాలా ప్రత్యామ్నాయాలు అందుబాటులో ఉన్నాయి. రింకూ సింగ్, శివమ్ దూబెతో పాటు హార్దిక్ పాండ్య ఫినిషర్ పాత్ర పోషించగలడు. తిలక్‌వర్మ కూడా సమర్థుడే. ప్రపంచకప్‌నకు ముందు ఎవరు సరైన వాళ్లో గుర్తించాల్సి ఉంటుంది. డెత్ బౌలింగ్‌పై కూడా అంచనాకు రావాలి. నాలుగు ఓవర్లలో రెండు బుమ్రా వేస్తాడు. మిగతా రెండు ఓవర్లు ఎవరు వేస్తారన్నది కీలకం. దీనిపై ఆసియా కప్‌లో స్పష్టత రావొచ్చు. కాబట్టి ఆసియా కప్‌లో ఫినిషర్, డెత్ బౌలింగ్‌పై భారత్ ఎక్కువగా దృష్టి సారించొచ్చు.మరో పుజారా రాడుక్రికెట్లో పుజారా ఓ అద్భుతం. టెస్టు స్పెషలిస్టుగా భారత్‌కు గొప్ప సేవలు అందించాడు. ఐపీఎల్ కోసమో.. పొట్టి ఫార్మాట్ కోసమో తన ఆటతీరులో ఎలాంటి మార్పులు చేసుకోకుండా సంప్రదాయ టెస్టు క్రికెట్‌నే నమ్ముకున్నాడు. కేవలం టెస్టులే ఆడేవాళ్లు ఇకమీదట ఉండకపోవచ్చు. అలాఅని టెస్టు క్రికెటర్లు ఉండరని చెప్పను. అన్ని ఫార్మాట్లలో ఆడే ఆటగాళ్లు ఎక్కువగా కనిపించే అవకాశముంది. శుభ్‌మన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా మాదిరిగా మూడు ఫార్మాట్లపై దృష్టిసారించే ఆటగాళ్ల సంఖ్య పెరుగుతుంది. భారత టెస్టు జట్టులోని ఆటగాళ్లలో అత్యధికులు టీ20లు ఆడుతున్నారు. పొట్టి ఫార్మాట్ షాట్లు టెస్టుల్లోకి వచ్చేశాయి. పుజారా మాదిరిగా క్రీజును అతుక్కుపోయే ఆటగాళ్లు ఇకపై రాకపోవచ్చు.

## ఆసియా పండుగకు సిద్ధమా!




భారత అభిమానులు పొట్టి క్రికెట్ వినోదానికి దూరమై చాలా రోజులైపోయింది. జూన్ 3న ఐపీఎల్ ముగిశాక అభిమానులకు ఇష్టమైన ఫార్మాట్లో భారత ఆటగాళ్లను చూసే అవకాశం లేకపోయింది. ఇంగ్లాండ్‌తో అయిదు టెస్టుల సిరీస్ ముగిశాక నెల రోజులకు పైగా అసలు అంతర్జాతీయ క్రికెట్ వినోదమూ లేదు. అయితే ఈ విరామం తర్వాత మళ్లీ క్రికెట్ సందడికి రంగం సిద్ధమైంది. అందులోనూ అది బహుళ దేశాల టోర్నీ. పైగా ఫార్మాటేమో టీ20. అన్నింటికీ మించి చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో టీమ్ఇండియా తలపడబోతోంది. ఇంకో మూడు రోజుల్లో మొదలయ్యే ఆ ప్రతిష్ఠాత్మక టోర్నీయే.. ఆసియా కప్. ఒకప్పుడు వన్డే ఫార్మాట్లో మాత్రమే జరిగిన ఆసియా కప్‌ను.. 2016లో తొలిసారి పొట్టి ఫార్మాట్లో నిర్వహించారు. 2022లో మరోసారి ఆ ఫార్మాట్లో టోర్నీ జరిగింది. ఆ సంవత్సరాల్లో టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని అలా చేశారు. వచ్చే ఏడాది పొట్టి కప్పు జరగనుండడంతో ఈసారి మళ్లీ టోర్నీని టీ20 ఫార్మాట్లో చూడబోతున్నాం. ప్రస్తుత టోర్నీలో 8 జట్లు బరిలోకి దిగుతున్నాయి. ఈ నెల 9న అఫ్గానిస్థాన్, హాంకాంగ్ మధ్య తొలి మ్యాచ్ జరుగుతుంది. 10న యూఏఈతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడుతుంది. 14న భారత్ పాక్ తలపడతాయి.

ఇప్పటిదాకా 16 ఆసియా కప్‌లు జరిగాయి. అత్యధికంగా భారత్ 8సార్లు కప్పు గెలుచుకుంది.

ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరగనుండడం ఇది మూడోసారి. 2016లో తొలి ఆసియా కప్ టీ20 టోర్నీ జరిగింది. అప్పుడు భారతే విజేతగా నిలిచింది. 2022లో భారత్ ఫైనల్ చేరలేకపోయింది. పాకిస్థాన్‌ను ఓడించి శ్రీలంక కప్పు సాధించింది.

చివరగా 2023లో వన్డే ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌ను భారత్ సొంతం చేసుకుంది.

ఒమన్ తొలిసారిగా ఆసియా కప్‌లో బరిలోకి దిగుతోంది. హాంకాంగ్ రెండుసార్లు (2018, 2022), యూఏఈ ఒక్కసారి (2016) టోర్నీలో ఆడాయి.

ఈసారి టోర్నీలో బరిలోకి దిగుతున్న జట్లు. అత్యధిక సంఖ్యలో జట్లు పాల్గొంటున్న టోర్నీ ఇదే. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, హాంకాంగ్, యూఏఈ, ఒమన్ జట్లు పోటీలో ఉన్నాయి.

# సబలెంకా X అనిసిమోవా



## టైటిల్ పోరులో ఢీ

## సెమీస్‌లో ఓడిన ఒసాకా, పెగులా

## యుఎస్ ఓపెన్



**యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్‌లో టైటిల్ పోరులో తలపడే ప్లేయర్లెవరో తేలిపోయింది. ట్రోఫీ నిలబెట్టుకోవడం కోసం అనిసిమోవాతో అర్యానా సబలెంకా అమీతుమీ తేల్చుకోనుంది. స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసిన ఒసాకా, పెగులా పోరాటం సెమీస్‌లోనే ముగిసింది. ఒసాకాను అనిసిమోవా ఓడించగా.. పెగులాపై సబలెంకా గెలిచింది.**

న్యూయార్క్: బెలారస్ తార సబలెంకా అదరగొట్టింది. ఫామ్ కొనసాగిస్తూ ఈ టాప్‌సీడ్ ప్లేయర్ మళ్లీ యుఎస్ ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది. మహిళల సింగిల్స్ సెమీస్‌లో ఆమె 46, 63, 63తో జెస్సికా పెగులా (అమెరికా)ను ఓడించింది. వర్షం రావడంతో స్టేడియం పైకప్పు మూసి ఆడించిన ఈ సెమీస్ పోరులో సబలెంకా ఆరంభం నుంచి దూకుడుగా ఆడింది. ఆరో గేమ్‌లో బ్రేక్ సాధించి 42తో ఆధిక్యంలో నిలిచింది. కానీ పెగులా వదల్లేదు. 44తో స్కోరు సమం చేసింది. తొమ్మిదో గేమ్‌లో సబలెంకా సర్వీస్ బ్రేక్ చేసిన ఆమె.. అదే జోరుతో సెట్ గెలిచింది. రెండో సెట్లో సబలెంకా ఆధిపత్యం ప్రదర్శించింది. 30తో ముందంజ వేసిన ఆమె.. అదే దూకుడుతో సెట్ గెలిచి మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణయాత్మక మూడో సెట్లోనూ సబలెంకాదే జోరు. రెండో గేమ్‌లోనే బ్రేక్ సాధించి 20తో నిలిచిన ఆమె.. అదే ఊపులో సెట్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. మ్యాచ్‌లో సబలెంకా 7 ఏస్‌లతో పాటు 40 విన్నర్లు కొట్టింది. ఈ టోర్నీలో తుదిపోరుకు అర్హత సాధించడం సబలెంకాకు ఇది వరుసగా మూడోసారి. 2023లో టోర్నీ ఫైనల్లో కొకో గాఫ్ చేతిలో ఓడిన ఆమె.. గతేడాది తుదిపోరులో పెగులాను ఓడించి టైటిల్ గెలిచింది.

ఒసాకా జోరుకు తెర: పునరాగమనం తర్వాత అదిరే ప్రదర్శన చేసిన నవోమి ఒసాకా జోరుకు తెరపడింది. ఈ జపాన్ స్టార్ కథ సెమీస్‌తో ముగిసింది. ఎనిమిదో సీడ్ అనిసిమోవా (అమెరికా) 67 (47), 76 (73), 63తో ఒసాకాను ఓడించింది. మ్యాచ్‌లో ఓడినా ఒసాకా పోరాటం ఆకట్టుకుంది. ఆరంభం నుంచి ఈ జపాన్ అమ్మాయి దూకుడు ప్రదర్శించింది. తొలి సెట్లో 20తో ఆధిక్యంలోకి వెళ్లింది. అనిసిమోవా పుంజుకోవడంతో సెట్ టైబ్రేకర్‌కు మళ్లింది. టైబ్రేకర్‌లోనూ ఒసాకా రాణించింది. బలమైన సర్వీసులతో సెట్‌ను కైవసం చేసుకుంది. రెండో సెట్లోనూ ఒసాకా, అనిసిమోవా నువ్వానేనా అన్నట్లు పోరాడారు. ఈ సెట్‌లోనూ టైబ్రేకర్ తప్పలేదు. ఈసారి వంతు అనిసిమోవాది. ఒత్తిడిలో నిలిచిన ఆమె.. సెట్ గెలిచి మ్యాచ్‌ను మూడో సెట్‌కు మళ్లించింది. ఫలితాన్ని నిర్ణయించే మూడో సెట్లో ఒసాకా ఆరంభంలో బాగానే ఆడింది. తర్వాత తడబడింది. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి అవకాశం ఇచ్చింది. దీంతో 31తో ఆధిక్యంలోకి వెళ్లిన అనిసిమోవా.. అదే జోరుతో సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచింది. అనిసిమోవా 7 ఏస్‌లు, 50 విన్నర్లు కొట్టింది. ఒసాకా 15 ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టినా.. 27 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. ఈ సీజన్లో గ్రాండ్‌స్లామ్ ఫైనల్ చేరడం అనిసిమోవాకు ఇది వరుసగా రెండోసారి. వింబుల్డన్‌లోనూ ఆమె తుది పోరుకు అర్హత సాధించింది. వింబుల్డన్ సెమీస్‌లో సబలెంకానే ఓడించి ఫైనల్ చేరిన అనిసిమోవా.. ఇప్పుడు ఈ బెలారస్ అమ్మాయితోనే టైటిల్ కోసం తలపడబోతోంది. "ఓడిపోయినందుకు బాధగా లేదు. ఈ టోర్నీలో శాయశక్తులా ఆడాను అది చాలు'' అని మ్యాచ్ అనంతరం ఒసాకా పేర్కొంది.

బాంబ్రి ద్వయం ఔట్: పురుషుల డబుల్స్‌లో యుకి బాంబ్రి జోడీ పోరాటం ముగిసింది. సెమీఫైనల్లో యుకిమైకేల్ వీనస్ (న్యూజిలాండ్) జంట 76 (72), 67 (57), 46తో సాలిస్‌బరిసుప్‌స్కీ (బ్రిటన్) ద్వయం చేతిలో ఓడింది. మ్యాచ్‌లో మూడుసార్లు సర్వీస్ కోల్పోయిన యుకి జోడీ ఓటమిని కొనితెచ్చుకుంది. ఓపెన్ శకంలో భారత్ తరఫున పురుషుల విభాగంలో ఆనంద్ అమృత్‌రాజ్, విజయ్ అమృత్‌రాజ్, లియాండర్ పేస్, మహేష్ భూపతి, రోహన్ బోపన్న తర్వాత గ్రాండ్‌స్లామ్ టోర్నీ సెమీఫైనల్ చేరిన ఆటగాడు యుకి మాత్రమే.

**దబ్రౌస్కీ జంటకు టైటిల్: మహిళల డబుల్స్ టైటిల్‌ను దబ్రౌస్కీ (కెనడా)-రాట్లిఫ్ (న్యూజిలాండ్) జంట గెలుచుకుంది. ఫైనల్లో దబ్రౌస్కీ ద్వయం 6-4, 6-4తో సినియాకోవా (చెక్)-టౌన్‌సెండ్ (అమెరికా) జోడీని ఓడించింది.**

# మెస్సి.. సొంతగడ్డపై చివరి సంతకం!



**బ్యూనస్ ఎయిర్స్: అర్జెంటీనా ఫుట్‌బాల్ సూపర్ స్టార్ లియోనెల్ మెస్సి.. సొంతగడ్డపై చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడేసినట్లే. 36 ఏళ్ల మెస్సి.. వచ్చే ఏడాది జరిగే ఫుట్‌బాల్ ప్రపంచకప్ కోసం సొంతగడ్డపై జరిగిన చివరి క్వాలిఫయింగ్ మ్యాచ్‌లో బరిలోకి దిగాడు. వెనెజువెలాతో జరిగిన ఈ మ్యాచ్‌లో అర్జెంటీనా 3-0తో ఘనవిజయం సాధించింది. ఇందులో మెస్సి రెండు గోల్స్ కొట్టి.. తన కోసం భారీగా తరలివచ్చిన అభిమానులను ఉర్రూతలూగించాడు. అతను 39, 80 నిమిషాల్లో స్కోర్ చేశాడు. మరో స్టార్ ఆటగాడు మార్టినెజ్ 76వ నిమిషంలో గోల్ కొట్టాడు. వచ్చే ఏడాది తన చివరి ప్రపంచకప్ ఆడి మెస్సి రిటైరవుతాడని భావిస్తున్నారు. 2030 ప్రపంచకప్‌లో ఆడే అవకాశాలు లేనట్లే. కాబట్టి మళ్లీ మెస్సి.. అర్జెంటీనాలో ఆడకపోవచ్చన్న ఉద్దేశంతో సొంతగడ్డపై ఇదే అతడికి వీడ్కోలు మ్యాచ్‌గా భావిస్తున్నారు.**

# దుమ్ములేపిన సౌతాఫ్రికా.. పాకిస్తాన్‌ను వెనక్కి నెట్టి




**ఐసీసీ వన్డే వన్డే ర్యాంకింగ్స్‌లో సౌతాఫ్రికా దుమ్ములేపింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ తాజాగా ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో సౌతాఫ్రికా టాప్-5లోకి దూసుకొచ్చింది. గురువారం ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేకు ముందు ప్రోటీస్ జట్టు ఆరో స్థానంలో ఉండేది.అయితే ఇంగ్లండ్‌పై అద్భుత విజయం సాధించడంతో సౌతాఫ్రికా.. పాకిస్తాన్‌ను వెనుక్కి నెట్టి ఐదో స్థానానికి చేరుకుంది. సఫారీల ఖాతాలో ప్రస్తుతం 101 రేటింగ్ పాయింట్లు ఉండగా.. ఆరో స్థానంలో పాక్ వద్ద 100 రేటింగ్ పాయింట్ల ఉన్నాయి. సౌతాఫ్రికా జట్టు ఇటీవల కాలంలో వన్డేల్లో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది.**

**గత నెలలో ఆసీస్‌తో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకున్న సఫారీలు ఇప్పుడు ఇంగ్లీష్ జట్టు భరతం పట్టారు. వరుస సిరీస్ విజయాలతో సౌతాఫ్రికా ర్యాంకింగ్స్‌లో భారీ మార్పులు చోటు చేసుకుంది. ఇదే జోరును సౌతాఫ్రికా కొనసాగిస్తే మరి కొద్ది రోజుల్లో రెండో స్థానానికి చేరుకునే అవకాశముంది.**

**ప్రస్తుతం వన్డేల్లో వరల్డ్ నంబర్ వన్ జట్టుగా టీమిండియా(124 రేటింగ్ పాయింట్లు) కొనసాగుతోంది. ఆ తర్వాత స్థానాల్లో వరుసగా న్యూజిలాండ్(109), ఆస్ట్రేలియా(106), శ్రీలంక(103) ఉన్నాయి. రెండో ర్యాంక్‌కు చేరాలంటే సౌతాఫ్రికాకు కేవలం 8 రేటింగ్ పాయింట్లు మాత్రమే అవసరం.**

**ఉత్కంఠ పోరులో ప్రోటీస్ విజయం..**

**కాగా లార్డ్స్ వేదికగా నువ్వానేనా అన్నట్లు సాగిన మ్యాచ్‌లో 5 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌పై సౌతాఫ్రికా విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 330 పరుగులు సాధించింది. ప్రోటీస్ బ్యాటర్లలో మాథ్యూ బ్రీట్జ్కే దుమ్ములేపాడు.**

**77 బంతులు ఎదుర్కొన్న బ్రీట్జ్కే.. ఏడు ఫోర్లు, మూడు సిక్సర్ల సాయంతో 85 పరుగులు చేశాడు. అతడికి తోడుగా ట్రిస్టన్ స్టబ్స్ (58), డెవాల్డ్ బ్రెవిస్ (42), కార్బిన్ బాష్ (32 నాటౌట్) రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ నాలుగు వికెట్లు దక్కించుకోగా.. ఆదిల్ రషీద్ రెండు, జేకబ్ బెతెల్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. అనంతరం లక్ష్య చేధనలో ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 325 పరుగులకే పరిమితమైంది. ఆఖరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 16 పరుగులు అవసరమవ్వగా.. సేన్ ముత్తుస్వామి అద్భుతంగా బౌలింగ్ చేయడంతో కేవలం 10 పరుగులు మాత్రమే వచ్చాయి.**